# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 141 VEKUVA SAMAYAM TELUGU DAILY

⋆ Mahabubnagar ⋆ Hyderabad ⋆ Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: శనివారం 13 జూన్ 2026




డ్రగ్స్, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలనకు సమాజమంతా ఏకమవ్వాలి

4వ పేజీలో...




**న్యూఢిల్లీ, సమయం ప్రతినిధి:** తృణమూల్ కాంగ్రెస్ (TMC)లో తలెత్తిన సంక్షోభం పతాక స్థాయికి చేరుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. పార్టీ అధినాయకత్వంపై అసంతృప్తితో రగులుతున్న తిరుగుబాటు ఎంపీలు తమదే 'నిజమైన టీఎంసీ' పార్లమెంటరీ గ్రూప్ అని క్లెయిమ్ చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలుసు కోనున్నారు. ఈ విషయాన్ని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా ధ్రువీకరించారు. ఇప్పటికే తమ గ్రూపు స్పీకర్‌కు ఒక రిప్రజెంటేషన్ సమర్పించిందని, తమను 'రియల్ టీఎంసీ' పార్లమెంటు గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు ఈనెల 15న మరోసారి కలుసుకోనున్నామని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా తెలిపారు. ప్రత్యేక పార్లమెంటరీ గ్రూపు ఏర్పాటుకు, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకు మద్దతించేందుకు రెబల్ ఎంపీలు పట్టుదలగా ఉండగా, వారికి మద్దతిస్తున్న వారిలో బసునియా ఉన్నారు. ఆయన కూచ్ బెహర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.




**సమయం ప్రతినిధి:** కావేరి నదిపై వివాదాస్పదమైన మేకెదాటు ప్రాజెక్ట్ నిర్మాణానికి త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని కోరుతూ కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. బెంగళూరు తాగునీటి అవసరాలు, విద్యుత్ ఉత్పత్తికి ఇది కీలకమని కన్నడిగులు వాదిస్తున్నారు. మరోవైపు.. దీనివల్ల తమకు నీటి కొరత ఏర్పడుతుందంటూ తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ మేరకు తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ ఆ ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. సీఎం పదవి చేపట్టాక ఢిల్లీలో ప్రధానిని కలిసిన డీకే.. ఇరు రాష్ట్రాల మధ్య వివాదాన్ని రేకెత్తిస్తున్న మేకెదాటు ప్రాజెక్టుకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని మోదీని కోరారు. సుప్రీం కోర్టులో తమిళనాడు దాఖలు చేసిన రివ్యూ, ఇతర అనుబంధ పిటిషన్లను న్యాయస్థానం కొట్టేసిందని ప్రస్తావిస్తూ.. కేంద్రం వెంటనే తగు క్లియరెన్స్ ఇవ్వాలని లేఖలో విన్నవించారు. ఈ ప్రాజెక్ట్ అంశంపై తుది నిర్ణయం తీసుకునే అధికారం కావేరీ వాటర్ మేనేజ్మెంట్ అథారిటీ, కేంద్ర జల సంఘంలకే ఉందని ఆయన స్పష్టం చేశారు.




**సమయం ప్రతినిధి:** కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత స్మృతి ఇరానీ పేరు అమేథీ జిల్లాలోని మైదాన్ మైవా గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా నుంచి గల్లతైంది. 2024 లోక్‌సభ, 2022 అసెంబ్లీ ఓటర్ల జాబితాలో ఇదే ప్రాంతం నుంచి ఆమె పేరు ఉంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఓడించి 2019 నుంచి 2024 వరకూ అమేథీ నియోజకవర్గానికి స్మృతి ఇరానీ ప్రాతినిధ్యం వహించారు. 2019 పార్లమెంటరీ ఎన్నికల్లో గెలుపు అనంతరం అమేథీ జిల్లా గౌరీగంజ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మైదాన్ మైవాలో ఆమె ఒక ఇల్లు కట్టుకున్నారు. ఆ గ్రామ ఓటరుగా కూడా పేరు నమోదైంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్కడి నుంచే ఆమె తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ నేత కిషోరి లాల్ శర్మ చేతిలో ఓటమి చవిచూశారు. కాగా, జూన్ 10వ తేదీన పంచాయతీ ఓటర్ల జాబితాను ప్రకటించగా అందులో స్మృతి ఇరానీ పేరు కనిపించలేదు. దీనిపై ప్రస్తుతం విచారణకు ఆదేశించినట్లు అమేథీ జిల్లా మెజిస్ట్రేట్ సంజయ్ చౌహాన్ మీడియాకు తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాతే అసలు కారణం తెలుస్తుందని చెప్పారు.




తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు.

**న్యూఢిల్లీ, సమయం ప్రతినిధి :** తనకు హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడారా? అని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజేపీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు.

## నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి: హరీశ్ రావు



**కరీంనగర్, సమయం ప్రతినిధి :** రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్‌లోని హుజురాబాద్‌లో హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని ఆరోపించారు. కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు.







# సంపాదకీయం

## విధ్వంసం.. విశేషాలు.. వెలుగులు!

యుద్ధ విధ్వంసాలూ దారుణాలూ లెక్కలేనన్ని బాధలనూ కలగచేస్తాయనే సంగతి అందరికీ తెలిసిందే. అందులో ప్రత్యేకత ఏమీలేదు. ప్రతి యుద్ధంలోనూ అవే పునరావృతం అవుతాయి. వాటిల్లో సమిధలు అయ్యేదీ సాధారణ ప్రజలే. లెబనాన్‌లో ఇజ్రాయెల్ సాగిస్తోన్న దాడులకూ దురాగతాలకూ హెజ్బుల్లా తీవ్రవాదులే మరణించటం లేదు. సాధారణ ప్రజలే ఎక్కువగా బలవుతున్నారు. అమెరికా--ఇజ్రాయెల్‌లు 40 రోజుల పాటు ఇరాన్‌పై చేసిన యుద్ధంలో ఎంతమంది చనిపోయారో అంతకుమించి లెబనాన్ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కటువుగా హెచ్చరికలు చేసినా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఆపటం లేదు. ఏదో ఒక మిషతో వాటిని కొనసాగిస్తూనే ఉంది. ఇక లెబనాన్‌లో దాడులనూ విధ్వంసాలనూ ఆపితేనే శాంతిప్రక్రియ కొలిక్కివస్తుందని అమెరికాకు ఇరాన్ తేల్చిచెబుతోంది. పశ్చిమాసియాలో శాంతి ఏర్పడి హోర్ముజ్ దిగ్బంధం తొలగిపోవాలంటే లెబనాన్‌లో పరిస్థితి కుదుటపడాలి. అదంత తేలికగా జరుగుతుందని చెప్పలేం. 1975 నుంచి ఇప్పటివరకూ ఏదో విధంగా సంక్షోభాన్ని లెబనాన్ ఎదుర్కొంటూనే ఉంది. లెబనాన్ చాలా చిన్నదేశం. చమురు వనరులు పెద్దగా లేవు. ఆ దేశ ఉత్తరాది సరిహద్దు నుంచి దక్షిణాదికి మధ్య దూరం 217 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇక తూర్పు, పశ్చిమాల మధ్య దూరం మరీ తక్కువ. 32 నుంచి 88 కిలోమీటర్ల మధ్యే ఉంటుంది. మొత్తంగా దేశ విస్తీర్ణమే 10,452 చదరపు కిలోమీటర్లు మాత్రమే. అంటే హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలెప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధికి సమానంగా లెబనాన్ విస్తీర్ణం ఉంటుంది. జనాభా 58 నుంచి 60 లక్షల లోపుగానే ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. అంచనాలేనని ఎందుకు అనుకోవాల్సి వస్తుందంటే 1932 నుంచి ఇప్పటివరకూ అక్కడ జనాభాను అధికారికంగా గణించలేదు. 1932 నాటి లెక్కల ప్రకారమే ఇప్పటికీ అక్కడ చాలావరకూ పదవులూ ఉద్యోగాల పంపకాలూ ఆధారపడి ఉన్నాయి. ఇంకో విచిత్రం కూడా లెబనాన్‌లో ఉంది. మొత్తం జనాభాలో దాదాపు 15 నుంచి 20 లక్షల మంది సిరియా, పాలస్తీనా నుంచి వచ్చిన శరణార్థులే ఉన్నారు. అంటే జనాభాలోని ప్రతి నలుగురిలో ఒకరు శరణార్థే అన్నమాట. ఈ పరిస్థితి ప్రపంచంలో మరే దేశంలోనూ లేదు. లెబనాన్ అంటే హెజ్బుల్లాలు, ఇజ్రాయెల్‌పై వాళ్లు ప్రయోగించే రాకెట్లు మాత్రమే కాదు. అంతకు మించిన ఘనచరిత్రా లెబనాన్‌కు ఉంది. తొలి లిపి అక్కడే రూపుదిద్దుకున్నదని చెప్పే చరిత్రా మనకు ఎదురవుతుంది. యూరప్‌కూ ఆసియాకూ మధ్య శతాబ్దాలపాటు వారధిగా నిలిచింది. లెబనాన్‌లో అడుగుపెట్టని మహాసామ్రాజ్యం లేదు. మతహింస బాధితులందరికీ ఒకనాడు లెబనాన్ ఆశ్రయమిచ్చి అక్కున చేర్చుకొనేది. అందుకే ఈనాటి విధ్వంసాలు, ప్రతివిధ్వంసాలను దాటుకుని కాస్త వెనుకకు వెళ్లి చరిత్రను చూస్తే ఎన్నో విశేషాలూ, వెలుగులూ కనపడతాయి. కులాల జనాభా ప్రాతిపదిక మీద ఉద్యోగాలూ, పదవులూ ఇవ్వాలనే డిమాండు భారత్‌లో ఊపందుకుంటున్న వేళ లెబనాన్ ఎంతో ముందుగా ఆ తరహా పద్ధతిని మతప్రాతిపదికన ప్రవేశపెట్టి సాధించిన విజయాలనూ, తెచ్చిపెట్టుకున్న ఘోర సమస్యలనూ పరిశీలిస్తే ఇక్కడి సామాజిక సమస్యలపై ఎలాంటి వైఖరి అనుసరించాలో కొంతైనా తెలుస్తుంది.

పశ్చిమాసియాలో ఒకప్పుడు (1950, 1960ల్లో) లెబనాన్ చాలా వాటిల్లో ముందుండేది. బహుళపార్టీ రాజకీయ వ్యవస్థతో పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ తర్వాత ప్రజాస్వామ్యాన్ని కలిగిన దేశంగా గుర్తింపు ఉండేది. అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థకు కీలక దేశంగా రూపుదాల్చింది. దీంతోపాటు వినోదరంగం, ప్రసారమాధ్యమ రంగం, పర్యాటకరంగం బాగా అభివృద్ధి అయింది. విదేశీపెట్టుబడులకు ఎలాంటి ఆటంకం ఉండేది కాదు. పశ్చిమాసియాలో మిగులుధనం అంతా బీరూట్ బ్యాంకుల్లోకే ప్రవహించేది. పన్నులు సరళంగా ఉండటం పెట్టుబడులను బాగా ఆకర్షించటానికి తోడ్పడింది. తలసరి ఆదాయంలో లెబనాన్ 1950ల్లో పశ్చిమాసియాలో బాగా ముందుండేది. 1970ల మధ్యకు వచ్చేసరికి ఇదంతా మారిపోయింది. ఒకప్పుడు అన్ని మతాలకు రాజకీయపదవుల్లో, ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం కల్పించటానికి ఏర్పాటైన వ్యవస్థ కాలక్రమంలో మతతత్వ ఆలోచనలు బలపడటానికి దోహదం చేసింది. జాతీయభావన అట్టడుగుకు వెళ్లిపోయి మత, తెగ పక్షపాత ఆలోచనలూ ప్రయోజనాలే ప్రధానం అయ్యాయి. లెబనాన్‌లో ప్రధానంగా 18 మతసమూహాలను గుర్తించారు. జనాభాలో వాటి సంఖ్యను బట్టి రాజకీయాధికారంలో ప్రాతినిధ్యం కల్పించారు. జనాభాను మతవర్గాల వారీగా చూసి, ఆ వర్గాల వారీగా అధికారాన్ని కొంతవరకూ విభజించటం లెబనాన్‌పై ఫ్రెంచ్ నియంత్రణ (1920–1943) ఉన్న కాలంలోనే మొదలైంది. వలసదేశాల్లో ప్రజలను విభజించి పాలించే పద్ధతిని బ్రిటిషు పాలకులతో పాటు ఫ్రెంచ్ పాలకులూ పాటించారు. మతపరమైన విభజనలనూ, అపనమ్మకాలనూ తొలగించే రీతిలో కాకుండా అవి మరింత బలపడేలా విధానాలను రూపొందించారు. లెబనాన్‌కు 1943లో స్వాతంత్ర్యం లభించింది. అప్పుడే పెద్దమనుషుల ఒప్పందం లాంటిది కుదుర్చుకుని మతవర్గాల వారీగా (కన్ఫెనల్ సిస్టమ్) అధికారం కట్టబెట్టే విధానానికి సంపూర్ణ రాజ్యాంగబద్ధతను కల్పించారు. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత బ్రిటన్, ఫ్రాన్స్‌లు పశ్చిమాసియాలోని భూభాగాలను తమకు ఇష్టం వచ్చినట్లు పంచుకున్నాయి. రాజకీయ సరిహద్దులను తమ ప్రయోజనాల కోసమే నిర్ణయించాయి. అక్కడ నివసించే ప్రజల భావాలను పరిగణనలోకి తీసుకోలేదు. దీర్ఘకాలికంగా తలెత్తే సమస్యలనూ పట్టించుకోలేదు. ఏ దేశంలో ఏ భూభాగం ఉంటే సాంస్కృతికంగా ప్రజల మధ్య సారూప్యత ఉంటుందో గ్రహించలేదు. స్వార్థప్రయోజనాలే ప్రధానంగా అప్పట్లో తీసుకున్న నిర్ణయాలతో ఇప్పటికీ పశ్చిమాసియా భగ్గుమంటూనే ఉంది. యూదులకు పాలస్తీనాలో ప్రత్యేక దేశం ఏర్పాటుచేస్తామని బ్రిటన్ ఏకపక్షంగా ప్రకటించి, క్రమేపీ స్థానిక అరబ్బులను నిర్వాసితులను చేయటంతోనే అసలు నిప్పు రాజుకుంది. మొదట్లో మౌంట్ లెబనాన్ అనేది ఒక రాష్ట్రంగా టర్కీ సామ్రాజ్యంలో భాగంగా ఉండేది. అప్పటికి అక్కడ క్రైస్తవుల జనాభానే ఎక్కువగా ఉండేది. కొన్ని ఇతర భూభాగాలను కలిపి ఒక కొత్త దేశంగా గ్రేటర్ లెబనాన్ (1920)ను ఫ్రాన్స్ ఏర్పాటు చేసింది. కొత్త ప్రాంతాలు వచ్చి చేరటంతో ముస్లింల జనాభా పెరిగింది.

## మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశం




**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** జిల్లా వైద్య & ఆరోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం ఐడీఓసీ సమావేశ హాలులో జిల్లాలోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎంఎల్‌హెచ్‌పీ)తో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై ఈ సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ వో మాట్లాడుతూ కాలానుగుణంగా ప్రబలే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, అతిసార వ్యాధుల నివారణకు ఆరోగ్య ఉపకేంద్రాలు, గ్రామస్థాయిలో ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సురక్షిత తాగునీటి వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలను తొలిదశలోనే గుర్తించి నమోదు చేయడం, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం, రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సురక్షిత ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు అమలు చేయాలని ఆదేశించారు. కుష్ఠ, క్షయ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్సతో పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పీవో సీఎచ్ఐ డా. ఎన్. శైలజ, డీఎల్ఓ డా. రాజు, పీవో ఎంహెచ్ఎన్ డా. శివకాంత్, ఎస్ఓ నార్యానాయక్, డీపీఓ సీతారాం గౌడ్, ఎపిడెమియాలజిస్ట్ యుగంధర్, హెల్త్ ఎడ్యుకేటర్లు హన్మంతు, నర్సింహా, డీడీఎం మహేష్‌తో పాటు జిల్లాలోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు పాల్గొన్నారు.

## 14న కాక్ రోచ్ పార్టీ నిరసన

హైదరాబాద్ : దేశ రాజకీయాల్లో ‘ కాక్రోచ్ జనతా పార్టీ ‘ ఓ సంచలనం. ఓ కేసులో నిరుద్యోగ యువతను ‘బొద్దింకలు’, ‘పరాన్న జీవులు’తో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పోల్చడంతో సీజేపీ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రకటన వెలువడిన గంటల వ్యవధిలోనే ప్రధాన రాజకీయ పార్టీలకు మించి ఫోలోవర్లు వచ్చారు. ఐదు రోజుల వ్యవధిలోనే రెండు కోట్ల మంది ఫాలోవర్లకు చేరుకున్నారు. దేశం ఎదుర్కొంటున్న సంక్షోభానికి యువతలో అసంతృప్తి ఎలా ఎగిసిపడుతుందనడానికి ఇదే ఓ మచ్చు తునక. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై రాజధానిలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నాయకత్వంలో మొదటిసారి ప్రత్యక్ష నిరసన చేపట్టారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు కోరుతూ దేశవ్యాప్త ఆందోళన చేపడతామని ఆ ధర్నాలోనే దీప్కే ప్రకటించారు. దక్షిణ భారతదేశంలో సీజేపీ తొలి నిరసన జూన్ 14న హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో చేపట్టనుంది. విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం, పరీక్షా విధానాలలో సంస్కరణలు కోరుతూ చేపట్టిన ‘గోయింగ్ నేషనల్’ ఉద్యమంలో ఈ ఆందోళనలు ఒక భాగమని సీజేపీ చెబుతోంది. సీజేపీ విడుదల చేసిన అధికారిక షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లో నిరసన జూన్ 14న ఉదయం 10 గంటలకు ధర్నా చౌక్‌లో జరగనుంది. విద్యార్థి సంఘాలు, పౌర సమాజ సభ్యులు ఇందులో పాల్గొంటారని అంచనాతో శాంతియుత ప్రదర్శనకు పిలుపునిచ్చారు.అదే రోజున సాయంత్రం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కులో భారీ నిరసన జరుగుతుందని తెలిపింది. దక్షిణాదిన విస్తరణలో భాగంగా ఈ రెండు నిరసనలు చేపట్టినట్టు సీజేపీ పేర్కొంది. జూన్ 11న మహారాష్ట్రలోని పుణేలో నిరసన చేపట్టింది. జూన్ 12న ఉత్తర్ ప్రదేశ్ లక్నో (ఇకో గార్డెన్)లో, పంజాబ్‌లో జూన్ 13న అమృత్‌సర్‌లో, జూన్ 14 హైదరాబాద్, బెంగళూరు, జూన్ 15న రాజస్థాన్ రాజధాని జైపూర్, జూన్ 20 ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు నిర్వహిస్తామని వెల్లడించింది.ప్రశ్నపత్రాల లీకేజీ, ఫలితాల జాప్యం, నియామకాలు, ప్రవేశ పరీక్షలలో పారదర్శకత లోపించడం వంటి సమస్యలను పరిష్కరించడమే ఈ నిరసనల లక్ష్యమని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. ఈ వ్యవస్థ దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తోందని, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించడం లేదని ఆయన ఆరోపించారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరగనున్న నిరసన ఈ ఉద్యమంలో చివరి, అత్యంత ముఖ్యమైన ఘట్టంగా భావిస్తున్నారు. విద్యా రంగంలోని వ్యవస్థాగత వైఫల్యాలకు బాధ్యుడిగా భావిస్తున్న విద్యాశాఖ మంత్రి రాజీనామాతో సహా తమ డిమాండ్లు నెరవేరే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని దీప్కే పేర్కొన్నారు.ఇటీవలి నిరసనలలో విద్యార్థులు, యంగ్ ప్రొఫెషనల్స్, పౌర సమాజ కార్యకర్తలు పాల్గొన్నారు. స్కూల్, కాలేజీ విద్యార్థులు కూడా హాజరైనట్లు నివేదికలు సూచిస్తున్నాయి. వీరిలో చాలామంది మాస్కులు ధరించి, ప్లకార్డులతో నిరసనలలో పాల్గొనడం సీజేపీకి పెరుగుతున్న ఆదరణను ప్రతిబింబిస్తోంది. ఇప్పుడు నిరసనలు దక్షిణాదికి కూడా విస్తరిస్తున్నందున జూన్ 20న ఢిల్లీలో జరిగే ముగింపు ర్యాలీకి ముందు దేశవ్యాప్తంగా ఊపును తీసుకొచ్చేందుకు సీజేపీ కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు.

## జాతీయస్థాయిలో పవన్ ...

కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన జనసేన పార్టీ, ఇప్పుడు జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా ఈ నెల 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు జనసేన పార్టీ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనుంది. పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా ఈ సమావేశాలకు హాజరై దిశానిర్దేశం చేయనున్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్న జనసేన సిద్ధాంతాలను, భావజాలాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ పర్యటనను ఒక వేదికగా మలుచుకోనున్నారు. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన అంశం సేన గళం. సమాజంలో బాధ్యతాయుతమైన రాజకీయ సంస్కృతిని పెంపొందించడం, కుల రాజకీయాలకు అతీతంగా అభ్యుదయ భావాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పవన్ కల్యాణ్ ఇటీవలే ఈ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా నేటి తరం యువత జెన్ జీ ఆకాంక్షలకు అనుగుణంగా, రాజ్యాంగ విలువల పరిరక్షణే ధ్యేయంగా ఈ సేన గళం పనిచేయనుంది. ఈ వేదిక ముఖ్య ఉద్దేశాలు, ఆశయాలను జాతీయ మీడియా ద్వారా దేశ ప్రజలకు పవన్ కల్యాణ్ వివరించనున్నారు.ఢిల్లీ పర్యటన కోసం జనసేన పార్టీకి చెందిన సుమారు 150 మంది ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు తరలివెళ్లనున్నారు. దేశ రాజధానిలో జనసేన క్యాడర్ ఇంత పెద్ద ఎత్తున ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి. మూడు రోజుల పాటు జరిగే ఈ విస్తృత స్థాయి సమావేశాల్లో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ మరియు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలలో పార్టీ విస్తరణపై పవన్ కల్యాణ్ లోతుగా చర్చించనున్నారు. పాతకాలపు బూజుపట్టిన కుల రాజకీయాలను, వ్యక్తిగత దూషణల సంస్కృతిని పక్కనపెట్టి..వాస్తవాలు, ప్రజాహితం ఆధారంగానే రాజకీయాలు సాగాలన్నదే పవన్ కల్యాణ్ ఆలోచన. ముల్లును ముల్లుతోనే తీయాలి.. ఒక కులం వారు విమర్శిస్తే అదే కులం వారితో తిట్టించాలి” అనే పాత ధోరణికి స్వస్తి పలకాలని ‘సేన గళం’ ద్వారా ఆయన పిలుపునిచ్చారు. ఈ వినూత్న పొలిటికల్ ఫిలాసఫీని జాతీయ స్థాయిలో ప్రజలకు పరిచయం చేయడం ఈ ఢిల్లీ టూర్ ప్రధాన ఎజెండా.ఢిల్లీ పర్యటన ముగింపు రోజున పవన్ కల్యాణ్ జాతీయ స్థాయి నేతలతో భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేనకు ఇటీవల ఏపీలో ఒక రాజ్యసభ స్థానం కూడా దక్కడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. జాతీయ స్థాయిలో జనసేన గళాన్ని బలంగా వినిపించడానికి, దేశ రాజధానిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడానికి ఈ 3 రోజుల ఢిల్లీ సమావేశం ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## అటు కేసీఆర్... ఇటు కేటీఆర్...

మెదక్ : తెలంగాణ రాజకీయాలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి తర్వాత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు మైండ్ బ్లోయింగ్ ప్లాన్‌తో పొలిటికల్ గ్రౌండ్‌లోకి దూకేందుకు సిద్ధమైంది. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరూ ఒకేసారి క్షేత్రస్థాయిలోకి రాబోతుండటం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. తండ్రీకొడుకులు ఇద్దరూ ఒకే వ్యూహంతో, కానీ భిన్న రూపాల్లో ప్రజల ముందుకు రావడం ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది.ఎన్నికల ఫలితాల తర్వాత కేసీఆర్ ఎక్కువగా ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారంటూ ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు గులాబీ బాస్ రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. తెలంగాణవ్యాప్తంగా భారీ బస్సు యాత్రకు కేసీఆర్ శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ యాత్ర ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తూ, నేరుగా ప్రజలతో మమేకం కావాలని ఆయన భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కేడర్‌లో మళ్లీ మునుపటి జోష్ నింపడం, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ యాత్ర సాగనుంది. ప్రస్తుతం పార్టీ ముఖ్య నేతలు ఈ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను ఫైనలైజ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు.మరోవైపు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరికొత్త పంథాను ఎంచుకున్నారు. తండ్రి బస్సు యాత్ర చేస్తుంటే, కొడుకు సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. యువతను, సామాన్య ప్రజలను ఆకట్టుకునేలా సుదీర్ఘ కాలం పాటు ఈ పాదయాత్ర సాగనుంది. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, జనాన్ని పలకరిస్తూ సాగనున్న ఈ యాత్ర పార్టీకి కొత్త ఊపిరి పోస్తుందని బీఆర్ఎస్ శ్రేణులు గట్టి నమ్మకంతో ఉన్నాయి. తండ్రి బస్సుపై ఉంటూ.. కొడుకు నడుస్తూ జనాన్ని పలకరించే ఈ డ్యూయల్ స్ట్రాటజీ తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ప్రస్తుతం తెలంగాణలో పొలిటికల్ సినారియో పూర్తిగా మారిపోయింది. ఓ వైపు అధికార కాంగ్రెస్, మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. రెండు పార్టీలు బీఆర్ఎస్‌ను తీవ్రంగా కార్నర్ చేశాయి. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా, ముమ్మందు ఆ పార్టీని మూడో స్థానంలోకి నెట్టేయాలని ఉమ్మడిగా గట్టి వ్యూహాలు రచిస్తున్నాయి. ఇలాంటి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో తామేంటో, తమ సత్తా ఏంటో చాటాల్సిన అగ్నిపరీక్ష బీఆర్ఎస్‌కు ఎదురైంది. పార్టీని మళ్లీ పూర్వ వైభవానికి తీసుకురావాలంటే జనంలోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదని గులాబీ అధిష్ఠానం భావించింది. అందుకే ఇంతకాలం లో-ప్రొఫైల్ మెయింటైన్ చేసిన కేసీఆర్, కేటీఆర్ ఇద్దరూ ఒకేసారి రోడ్లపైకి వస్తున్నారు.బీఆర్ఎస్ శ్రేణుల్లో ఈ వార్త కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ రెండు యాత్రల పూర్తి షెడ్యూల్, అధికారిక రూట్ మ్యాప్స్ త్వరలోనే విడుదల కానున్నాయి. మరి తండ్రీ కుమారుల స్ట్రాటజీ బీఆర్ఎస్‌ను మళ్లీ రేసులోకి తెస్తుందా? కాంగ్రెస్, బీజేపీల ముకుమ్మడి దాడిని తట్టుకుని గులాబీ పార్టీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందా? అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.







# ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం : ప్రభుత్వ విప్

**(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్) :** ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామన్నారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ నగరం లోని పాలమూరు గో ఆధార్ ఫార్మర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయంలో అధికంగా రసాయనాల వినియోగం వల్ల నేల నాణ్యత తగ్గిపోవడం, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రసాయనాలు, చీడపీడల మందులు వాడకుండా ఆర్గానిక్ పద్ధతిలో పంటలను పండించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పండించిన పంటలు ఆరోగ్యకరంగా ఉండటంతో పాటు మార్కెట్లో కూడా మంచి డిమాండ్ కలిగి ఉంటాయని, రైతులు ఈ విధానాన్ని అవలంబించడం ద్వారా వారి ఆదాయం కూడా పెరగడమే కాకుండా సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారం అందించ వచ్చు అని తెలిపారు. ఆర్గానిక్ వ్యవసాయ సాగు దిశగా రైతులందరికీ అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవ



సరం ఉందన్నారు. అలాగే ఆర్గానిక్ పంటల మార్కెటింగ్‌కు తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు రైతులు సమూహాలుగా ఏర్పడి కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో ఆర్గానిక్ వ్యవసాయంపై చైతన్యం పెంచుతూ, పండించిన పంటలను నేరుగా వినియోగదారులకు అందించే విధానాన్ని అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్గానిక్ ఆహారం వినియోగాన్ని ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో రైతులు, అధికారులు కలిసి సమన్వయంతో పనిచేసి ఆర్గానిక్ వ్యవసాయాన్ని విస్తరించే దిశగా కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్గానిక్ వ్యవసాయం చేసేవారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు ఆయన ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, పాలమూరు గో ఆధార్ ఫార్మర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు ముకుంద రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వినోద్ కుమార్, రాజ్ గోపాల్ గౌడ్, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు ప్రారంభం



**దేవరకద్ర, (సమయం ప్రతినిధి):** దేవరకద్ర నియోజకవర్గంలోని మూసాపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డి లక్ష్మయ్య శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పార్టీ కండువా కప్పుకుని బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, పార్టీ సిద్ధాంతాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. రెడ్డి లక్ష్మయ్య చేరికతో తిమ్మాపూర్ గ్రామంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇండోర్ బాడ్మింటన్ స్టేడియాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**(సమయం ప్రతినిధి అలంపూర్) :** జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ పట్టణంలోని రాయచూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన ఖదీ= ఇండోర్ బాడ్మింటన్ స్టేడియంను నేడు అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఘనంగా ప్రారంభించారు. అయిజ పట్టణ క్రీడాకారులు తమ సొంత కృషితో ఏర్పాటు చేసుకున్న ఈ ఆధునిక ఇండోర్ స్టేడియాన్ని, క్రీడాకారుల ఆహ్వానం మేరకు చైర్మన్ ప్రారంభించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ కూడా అలవడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు మరియు యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కడప సెంట్రల్ జైలు జీవిత ఖైదీ పరార్

గూడూరు : కడప సెంట్రల్ జైలు లో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీ పరారయ్యాడు. నంద్యాల కానిస్టేబుల్ హత్య కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కుమార్ మరియు పోక్సో కేసులో 20 ఏళ్లు జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. అనారోగ్య కారణాల వల్ల ఏప్రిల్ నెలలో విశాఖ మానసిక ఆసుపత్రికి తరలించి, తిరిగి జైలుకు తరలిస్తుండగా గూడూరు రైల్వే స్టేషన్లో తప్పించుకుని పారిపోయాడు. నిందితుడు కోసం పోలీసులు గాలింపులు ప్రారంభించారు.

## వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్





**(సమయం ప్రతినిధి మహబూబ్ నగర్) :** మహబూబ్ నగరంలోని శ్రీ శ్రీ శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారి ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అమ్మవారి సంపూర్ణ ఆశీర్వాదాలు నగర ప్రజలందరి మీద ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నగరంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కలగాలని కోరుతూ ఆయన ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వాదం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు . ప్రభుత్వ విప్‌తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు దామోదర రాజనర్సింహ మరియు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీకి కత్తెర వేసిన మోదీ సర్కార్.. ఇక నాలుగు సిలిండర్లకే సబ్సిడీ!

**సమయం ప్రతినిధి :** ఎన్డీయే ప్రభుత్వ హయాంలో పేద, మధ్యతరగతి ప్రజలకు మళ్లీ కట్టెల పొయ్యే దిక్కయ్యేలా కనిపిస్తున్నది. పశ్చిమాసియా ఉద్రిక్తతల పేరిట ఇప్పటికే వంటగ్యాస్ సిలిండర్ల ధరలను దఫాలుగా పెంచుతున్న కేంద్రం.. ఇప్పుడు ఉజ్వల యోజన కింద పేదింటి మహిళలకు ఇచ్చే సిలిండర్ల సంఖ్యలోనూ భారీగా కోత విధించింది. ఈ విషయాన్ని ఆయిల్ కంపెనీలు వెల్లడించాయి.

**కోత ఇలా..** గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల సిలిండర్ ధర ప్రస్తుతం హైదరాబాద్‌లో రూ. 994గా ఉన్నది. అయితే, పేదింటి మహిళలపై ఆర్థిక భారం తగ్గించడంలో భాగంగా ప్రభుత్వం ఉజ్వల యోజన కింద ఒక్కో సిలిండర్‌పై రూ. 300 మేర సబ్సిడీ అందిస్తున్నది. దీంతో ఉజ్వల స్కీమ్‌లోని మహిళలకు ఒక్కో సిలిండర్ రూ. 694కే లభిస్తున్నది.

అయితే, ఈ స్కీమ్ కింద ఇప్పటివరకూ ఏడాదికి 9 సిలిండర్ల వరకూ తీసుకొనే వెసులుబాటు ఉండేది. అయితే, తాజా కోతలను అనుసరించి ఏడాదిలో 4 సిలిండర్లకు మాత్రమే ఈ సబ్సిడీ వర్తిస్తుందని కేంద్రప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఐదో సిలిండర్ కావాలంటే మొత్తం ధర అంటే రూ. 994 చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశాయి.

**ఒక్కో కుటుంబంపై రూ. 1500 భారం:** ఉజ్వల స్కీమ్‌లో భాగంగా గతంలో ఏడాదికి 9 సిలిండర్లకు రూ. 300 చొప్పున సబ్సిడీ వర్తించేది. దీంతో ఒక్కో సిలిండర్‌కు రూ. 694 మాత్రమే చెల్లించేవారు. అలా ఏడాదికి ఒక్కో పేద కుటుంబానికి రూ. 2,700 మేర ఆదా అయ్యేది. అయితే, తాజాగా సబ్సిడీ లిమిట్‌ను 4 సిలిండర్లకే పరిమితం చేయడంతో మిగతా ఐదు సిలిండర్లకు పూర్తి మొత్తం అంటే రూ. 994 చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన ఉజ్వల స్కీమ్ పరిధిలోకి వచ్చే ఒక్కో కుటుంబం ఏడాదికి రూ. 1,500 మేర అదనంగా



చెల్లించాల్సి వస్తున్నదని పలువురు వాపోతున్నారు. రాయితీకి కత్తెరేసిన కేంద్రం చర్యలతో పేదోడి బడ్జెట్ తలకిందులయ్యిందని విమర్శిస్తున్నారు.

**ఏటా కేంద్రానికి రూ. 15,855 కోట్లు**

కిందటి నెల నాటికి ఉజ్వల స్కీమ్ కింద 10.57 కోట్ల మంది లబ్ధిదారులుగా ఉన్నట్టు కేంద్రప్రభుత్వ గణాంకాలు చెప్తున్నాయి. తాజా నిర్ణయంతో ఉజ్వల స్కీమ్ పరిధిలోకి వచ్చే ఒక్కో కుటుంబంపై ఏటా పడే రూ. 1,500 అదనపు భారాన్ని లెక్కలోకి తీసుకొంటే, ప్రభుత్వ ఖజానాకు ఏటా రూ. 15,855 కోట్లు అదనంగా చేకూరనున్నట్టు ఆర్థిక నిపుణులు చెప్తున్నారు.

**తొలుత 12.. ఇప్పుడు 4**

2016లో ఉజ్వల స్కీమ్ ప్రారంభించారు. అప్పుడు ఏడాదికి 12 సిలిండర్లకు రాయితీని ఇచ్చేవారు. అయితే, గత ఏడాది ఆగస్టులో ఈ రాయితీ సిలిండర్ల సంఖ్యను 12 నుంచి 9కి కుదించారు. తాజాగా పశ్చిమాసియా సంక్షోభం నెపంతో 4కు తగ్గించారు. అలా మొత్తంగా ఏడాది వ్యవధిలో సిలిండర్ల రాయితీలో 66 శాతం మేర కోత విధించి పేదోడు మళ్లీ కట్టెల పొయ్యికి మళ్లే పరిస్థితిని కేంద్రం తీసుకొచ్చిందని విపక్ష నాయకులు మండిపడుతున్నారు.

వేకువ సమయం
శనివారం 13 జూన్ 2026





## డ్రగ్స్, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలనకు

# సమాజమంతా ఏకమవ్వాలి: కలెక్టర్ ఎమ్మెల్యే ఎస్పీ




**ప్రతి గ్రామం, ప్రతి కాలనీ డ్రగ్స్ రహితంగా మారేందుకు ప్రజల సహకారం అవసరం :ఎమ్మెల్యే**
**అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి, జిల్లా కలెక్టర్**
**డ్రగ్స్ సరఫరాదారులు, వినియోగదారులపై కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ**
**డ్రగ్స్‌కు దూరంగా ఉండండి-జీవితాలను, కుటుంబాలను కాపాడుకోండి**
**వనపర్తిని పూర్తిస్థాయి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం**
**కొత్తకోటలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో వేలాదిమందితో భారీ చైతన్య ర్యాలీ యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ**

(సమయం ప్రతినిధి కొత్తకోట) : శుక్రవారం రోజు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా డ్రగ్స్ నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలో భారీ స్థాయిలో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ గార్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొత్తకోట గాంధీ చౌరస్తా వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అతిథులు, ఏటీఆర్ కన్వెన్షన్ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలందరితో కలిసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన బాల కార్మిక, బాల్య వివాహాల నిర్మూలన అవగాహన పోస్టర్లను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ బారిన పడి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈగల్ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. డ్రగ్స్ అనే సామాజిక రుగ్మతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వనపర్తి జిల్లాను సంపూర్ణ డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

### యువత శక్తి దేశానికి ఆస్తి – డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..నేటి యువతే రేపటి భారతదేశానికి బలమైన పునాది అని, అలాంటి యువశక్తి మాదకద్రవ్యాల బారిన పడటం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు, కుటుంబ వ్యవస్థ, సమాజం మరియు దేశ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు క్షణిక ఆనందాన్ని కలిగించినప్పటికీ, అవి జీవితాంతం బాధలు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు నేరప్రవృత్తులకు దారితీస్తాయని తెలిపారు. విద్యార్థులు, యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తులు, గుంపులు లేదా అనుమానాస్పద కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే 1908 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి విద్యాసంస్థ, గ్రామం, కాలనీలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో డ్రగ్స్ నిర్మూలన కోసం నిరంతర చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్‌లో చదివి ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిని ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్, వనపర్తి డీఎస్పీ గిరిబాబు, కొత్తకోట సీఐ రాంబాబు, వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ సునీత పల్లవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, పోలీసు అధికారులు, వాకింగ్ అసోసియేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువత మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

---

# క్రమశిక్షణ ఉల్లంఘనపై కఠిన చర్యలు



**విధులకు గైర్హాజరు, 8 మంది అంగన్‌వాడీ సిబ్బంది సేవల రద్దు**
**విధులకు హాజరుకాని మూడు ప్రాజెక్టుల్లోని 8 మంది అంగన్‌వాడీ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్, సమయం ప్రతినిధి :** జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ లో క్రమశిక్షణను పటిష్టపరచడంతో పాటు సేవల నాణ్యతను మెరుగుపరచే దిశగా జిల్లా పరిపాలన కీలక చర్యలు, ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎంఎస్. నెం.14 నిబంధనల మేరకు, దీర్ఘకాలంగా విధులకు హాజరు కాకుండా ఉన్న 8 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సేవలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న కొంతమంది కార్యకర్తలు, ఆయాలు ఎలాంటి అనుమతి లేకుండా నెలల తరబడి, కొందరు సంవత్సరాల పాటు విధులకు గైర్హాజ రవుతూ కేంద్రాల నిర్వహణకు ఆటంకం కలిగించినట్లు వెల్లడించారు. సంబంధిత శాఖ అధికారుల నివేదికలు, విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు చేపట్టి వారి సేవలను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రా లు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం తో పాటు ఆరోగ్య సేవలు అందించే కీలక వ్యవస్థగా ఉన్నం దున సిబ్బంది నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవడం అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. అచ్చంపేట, బల్మూర్, కొల్లాపూర్ ప్రాజెక్టుల పరిధిలో పనిచేస్తున్న పలువురు అంగన్‌వాడీ సిబ్బంది 2023 ఫిబ్రవరి నుంచి 2026 జనవరి వరకు వివిధ కాలాల్లో విధులకు గైర్హాజ రవుతున్నట్లు రికార్డులు వెల్లడించినట్లు తెలిపారు. సంబంధిత అధికారుల పరిశీలన అనంతరం వారి తొలగింపునకు ప్రతిపాదనలు సమర్పించగా, వాటికి ఆమోదం లభించినట్లు చెప్పారు. తొలగింపునకు గురైన వారిలో అచ్చంపేట ప్రాజెక్టుకు చెందిన జి. వెంకటమ్మ, ఎస్. అరుణ, బల్మూర్ ప్రాజెక్టుకు చెందిన జి. సుల్తానమ్మ, జె. మహాలక్ష్మి, కొల్లాపూర్ ప్రాజెక్టుకు చెందిన సి. పద్మావతి, నిరంజన్‌బెల్ల, కాశమ్మ, దర్జి బక్కమ్మ, ఉన్నారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ విధుల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, అనధికార గైర్హాజరు లేదా విధుల పట్ల నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై భవిష్యత్తులో కూడా ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ సేవల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నా మని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల సేవల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తమ విధులను బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా నిర్వహిం చి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆయన సూచిం చారు. విధుల పట్ల నిర్లక్ష్యం లేదా క్రమశిక్షణా ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు.

---

## వనపర్తి జిల్లాలో అవినీతి అధికారులపై నిఘా పెట్టాలి

**బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయుడు**



**(సమయం ప్రతినిధి -వనపర్తి) :** వనపర్తి జిల్లాలో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయ న శుక్రవారం వనపర్తి జిల్లా కలె క్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. అనం తరం మహేందర్ నాయుడు మాట్లాడుతూ జిల్లాలో నిర్వహి స్తున్న ప్రజావాణిలో ప్రజలు వినతి పత్రాలు ఎన్నో ఇస్తున్న కూడా అధికారులు మాత్రం ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ సక్రమంగా పనిచేయడం లేదన్నారు. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూసి అవినీతికి పాల్పడుతున్న అధి కారులపై దృష్టి సారించాలన్నారు. ప్రజలు వారి సమస్యలు చెప్పుకునేందుకు అధికారుల దగ్గరకు వెళ్తే పట్టించుకోవడం లేదని, ముఖ్యంగా ప్రతి శాఖలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సామాన్య జనాలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని మండిపడ్డారు. డబ్బులు ఇస్తేనే పని అవుతుంది లేకపోతే పని చేయమని చెప్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు న్నారని, ఉద్యోగులు అవినీతికి పాల్పడకుండా ప్రతి శాఖలో ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూసి ఫిర్యాదులకు ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. అవినీతికి పాల్పడిన ఏ అధికారి అయినా...ఎంతటి వారైనా సరే వదిలి పెట్టకుండా బిసి పొలిటికల్ జెఏసి ప్రజల తరపున పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఏసిబి అధికారులను కలిసి అవినీతికి పాల్పడుతున్న అధికారులు మరియు ఉద్యోగులపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రథమ ప్రాధాన్యం

## ఆరోగ్య సూచికల మెరుగుదలే లక్ష్యం
## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సమీక్ష




**నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,..... జిల్లాలో వైద్య సేవల అమలుపై అంశాల వారీగా ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తానని, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలలో అందిస్తున్న సేవలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ప్రత్యేకంగా తల్లి-శిశు ఆరోగ్యంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీల నమోదు, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, ప్రసవానికి ముందు మరియు అనంతరం అవసరమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. జిల్లాలో తల్లి మరణాలు, శిశు మరణాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో పర్యవేక్షించాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీలను గుర్తించి వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల నియంత్రణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలను ముందుగానే అమలు చేయాలని ఆదేశించారు. ఆరోగ్య సూచికలను మెరుగుపరిచే దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బందిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ హెచ్చరించారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, ఇమినైజేషన్ అధికారి రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్వోలు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దీూాల పాత్ర కీలకం

– ఎంపీ డాక్టర్ మల్లు రవి




**(సమయం ప్రతినిధి కొల్లాపూర్) :** కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో SIR (Special Intensive Revision) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T) కోసం నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీూాలను ఉద్దేశించి ప్రసంగించిన డాక్టర్ మల్లు రవి ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో BLAల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడటంతో పాటు, తప్పులు లేకుండా ఓటరు జాబితాలను రూపొందించడంలో BLAలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. బిఅలాగే కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో దీూాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో దీూాలు వారధులుగా పనిచేయాలని, పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా BLAలకు పలు సూచనలు చేస్తూ, SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ గారు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామాల BLAలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల జీతాల వెంటనే విడుదల చేయాలి

గద్వాల : గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేసి, వారి వేతనాలను పెంచాలని కోరుతూ నేడు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు IFTU జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తీక్ తెలిపారు. గ్రామాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం ప్రజా సేవల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు నెలల తరబడి జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ..PDSU జిల్లా అధ్యక్షులు హలీం భాష, PYL జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, బుడ్డన్న గోవిందు ,వెంకటేశు ,కరెప్ప ఆంజనేయులు,బీచుపల్లి ,దేవరాజు, జైపాల్, నర్సింలు, సవరప్ప, పెద్ద రాముడు, శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజన వర్కర్ల ధర్నా



**(సమయం ప్రతినిధి వనపర్తి) :** మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ జీతాలు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వెంకటేష్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ కి వేతనంగా 3000 మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ డబ్బులతో వారి జీవనోపాధి ఎట్లా గడపాలి వేతనాల పేరుతో మన ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు రాజ్యసభ సభ్యులు లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారు. అనేక వసతులను పొందుతున్నారు కష్టించి పనిచేసే కార్మికులకు జీతాలు అగౌరవంగా ఉన్నాయి సౌకర్యాలు అసలు లేవు పని భద్రత అసలు లేదు మధ్యాహ్న భోజన కార్మికులకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పదివేల జీతం పెంచుతానని హామీ ఇవ్వడం జరిగింది అది నేటికీ నోచుకోలేదు కనీస వేతన చట్టం 26,000 ఇవ్వాలని ఉన్నప్పటికీ చట్టాన్ని తుంగలో తొక్కుతున్నాయి ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం వాటా 16000 రాష్ట్ర ప్రభుత్వం మాట 10000 మొత్తం ఈ వర్కర్స్ కి 26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన వర్కర్స్ బీమా సౌకర్యం కల్పించాలి ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలి నెల నెల చెల్లించాలి కోడిగుడ్డును ప్రభుత్వమే సరఫరా చేయాలి గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే చేయాలి అక్షయపాత్ర ను రద్దు చేయాలి విద్యార్థుల మెనూ బిల్లులను పెంచాలి.
సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డీఈవో సూపర్డెంట్ కి వినతినివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కర్స్ నీలకంఠం సరోజా భారతమ్మ లక్ష్మమ్మ లక్ష్మి రాములమ్మ అరుణమ్మ నరసమ్మ ఆయమ్మ సాయమ్మ తదితరులు పాల్గొన్నారు

## టైటిల్ ఫైట్.... కవిత వర్సెస్ కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో టీఆర్ఎస్ అనే మూడు అక్షరాలు ఇప్పటికీ భావోద్వేగాన్ని, చారిత్రక వారసత్వాన్ని కలిగి ఉన్నాయి. ఆ పేరును తమకు కేటాయించాలని అనేక పార్టీలు ఎన్నికల సంఘం (ఈసీ) ముందు పోటీ పడుతుండగా, బీఆర్ఎస్ నేతలు ఆ పేరు ఎవరికీ ఇవ్వకూడదని ఫిర్యాదు చేశారు. ఇది కేవలం పేరు వివాదం కాదు. ఇది తెలంగాణ ఉద్యమ వారసత్వం ఎవరి చేతుల్లో ఉండాలి, ఓటర్ల ముందు గుర్తింపు ఎలా ఉండాలి అనే ప్రశ్నను లేవనెత్తుతోంది. 2022లో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చుకున్నారు. దీంతో టీఆర్ఎస్ ఖాళీగా ఉంది. ఆ పేరు కోసం కొత్త పార్టీలు పోటీ పడుతున్నాయి. ఇందులో కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని 'తెలంగాణ రక్షణ సేన' ప్రముఖంగా ఉంది. ఆ పార్టీ పేరు ప్రకటనపై 600కి పైగా అభ్యంతరాలు వచ్చాయి. బీఆర్ఎస్ మద్దతుదారులు, తెలంగాణ ఉద్యమకారులు, సామాన్య ప్రజల నుంచి ఈసీకి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో కవిత పార్టీ నేతలు త్వరలో ఎన్నికల సంఘాన్ని నేరుగా కలిసి తమ వాదనను వినిపించనున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్ర సామాజిక సేన' కూడా టీఆర్ఎస్ పేరును తమకు కేటాయించాలని ఈసీని ఆశ్రయించింది. తెలంగాణ బయటి నుంచి వచ్చిన ఈ ప్రయత్నం, టీఆర్ఎస్ పేరు కేవలం తెలంగాణలోనే కాకుండా, సరిహద్దు ప్రాంతాల్లోని తెలుగు మాట్లాడే ప్రజల్లో కూడా గుర్తింపు కలిగి ఉందని చెబుతోందిభారతీయ రాజకీయాల్లో పార్టీ పేరు కేవలం ఒక లేబుల్ కాదు. అది ఓటర్ల మనసుల్లో నిలిచిపోయిన బ్రాండ్. టీఆర్ఎస్ పేరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంతో ముడిపడి ఉంది. ఆ ఉద్యమంలో పాల్గొన్న లక్షలాది మంది ప్రజలకు ఇది గౌరవం, గుర్తు. కొత్త పార్టీ ఆ పేరును ఉపయోగించుకుంటే, ఓటర్లు సులభంగా ఆకర్షితులవుతారు. అదే సమయంలో, బీఆర్ఎస్ తన పాత పేరును రక్షించుకోవాలనుకుంటోంది. పేరు మార్చుకున్న తర్వాత కూడా, ప్రజలు ఇంకా బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గానే గుర్తిస్తున్నారు. ఎన్నికల సంఘం ఈ వివాదంలో కీలక పాత్ర పోషించాలి. పార్టీల నమోదు నిబంధనల ప్రకారం, ఇప్పటికే ఉన్న పార్టీ పేరుకు సమీపంలో ఉన్న పేర్లను అనుమతించకూడదు. ఆఖ ఫిర్యాదు, కవిత పార్టీపై వచ్చిన వందలాది అభ్యంతరాలు, మహారాష్ట్ర పార్టీ కోరిక ఇవన్నీ ఈసీ ముందు ఉన్నాయి. ఈసీ ఒకవేళ కవిత పార్టీకి టీఆర్ఎస్ పేరు ఇస్తే, బీఆర్ఎస్ మద్దతుదారుల్లో అసంతృప్తి పెరగవచ్చు. ఒకవేళ నిరాకరిస్తే, కొత్త పార్టీలు "వారసత్వం అడ్డుకుంటున్నారు" అనే ఆరోపణలు చేయవచ్చు. రెండు వైపులా రాజకీయ లాభనష్టాలు ఉన్నాయి. అందుకే ఈసీ త్వరగా, పారదర్శకంగా నిర్ణయం తీసుకోవాలి. అన్ని పార్టీలను పిలిచి విన్నపాలు విని, స్పష్టమైన కారణాలతో తీర్పు ఇవ్వాలి. ఎన్నికల సంఘం న్యాయబద్ధంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తే, ఈ వివాదం తెలంగాణ రాజకీయాల్లో మరింత పరిపక్వతను తీసుకురావచ్చు.

# ఆధార్ సేవా సేవలను సద్వినియోగం చేసుకోండి : ప్రభుత్వ విప్

**(సమయం ప్రతినిధి మహబూబ్ నగర్) :** మహబూబ్ నగర్ నగరం లోని గణేష్ నగర్ లోని ఆధార్ సేవా కేంద్రంలో అందిస్తున్న సేవలను మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డిలి. మహబూబ్ నగర్ నగరం లోని గణేష్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధార్ సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవల గురించి, నిర్వహ న గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఆధార్ మన గుర్తింపు కాబట్టి ఆధార్ కార్డులో ఎటువంటి మార్పులు, సవరణలు ఉన్న ఎలాంటి సందేహం లేకుండా ఈ ఆధార్ సేవా కేంద్రం లో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డును పివిసి కార్డు రూపంలో ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ వెన్నెల రఘు, పాలమూరు యూనివర్సిటీ ఓఎస్డీ టు వైస్ ఛాన్సలర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు గోవింద్ యాదవ్, మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.ణేష్ నగర్ లోని ఆధార్ సేవా కేంద్రంలో అందిస్తున్న సేవలను మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి . మహబూబ్ నగర్ నగరం లోని గణేష్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధార్ సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవల గురించి, నిర్వహన గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఆధార్ మన గుర్తింపు కాబట్టి ఆధార్ కార్డులో ఎటువంటి మార్పులు, సవరణలు ఉన్న ఎలాంటి సందేహం లేకుండా ఈ ఆధార్ సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించు కోవాలని తెలిపారు. ఆధార్ కార్డును పివిసి కార్డు రూపంలో ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు



నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ వెన్నెల రఘు, పాలమూరు యూనివర్సిటీ ఓఎస్డీ టు వైస్ ఛాన్సలర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు గోవింద్ యాదవ్, మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనుల అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి





**విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి అంశాలపై ప్రత్యేక దృష్టి ఐటీడీఏ మన్ననూరులో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సమీక్ష**

**నాగర్ కర్నూల్, సమయం ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఐటీడీఏ మన్ననూరు ప్రాజెక్టు పరిధిలో అమలవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ వివిధ శాఖల అధికారులతో శుక్రవారం మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. చెంచు గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, చెంచు పెంటర్లలో అమలవుతున్న కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...... చెంచు గిరిజనులు, అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలవారి అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని, చెంచు కుటుంబాలకు విద్య, ఆరోగ్యం, తాగునీరు, పోషకాహారం, వనరులు, విద్యుత్, ఉపాధి అవకాశాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ పనితీరును సమీక్షిస్తూ చెంచు పెంటర్లలోని పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, వసతి గృహాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, డ్రాప్‌అవుట్‌ల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెంచు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుతున్న తీరును పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు, టీకాలు, పోషకాహార కార్యక్రమాలు క్రమం తప్పకుండా అందేలా చూడాలని, ప్రతి చెంచు పెంటకు ఆరోగ్య సిబ్బంది క్రమం తప్పకుండా వెళ్లి వైద్య సేవలు అందించడంతో పాటు సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, చెంచు పెంటర్లలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. పనిచేయని బోర్లు, పైపులైన్లు, నీటి సరఫరా వ్యవస్థలను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు నిరంతర నీటి సరఫరా కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చెంచు యువత ఉపాధి అవకాశాల పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. యువతకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖలు, ఐటీడీఏ, ఇతర సంస్థల సహకారంతో చెంచు యువతకు ఉపాధి కల్పనకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చెంచు పెంటల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అవసరమైన చోట్ల సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచు కుటుంబాలకు ఉపాధి, జీవనోపాధి అవకాశాల పెంపు కోసం లైవ్లీహుడ్ (Livelihood) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యాల విస్తరణలో భాగంగా ఇందిరా సౌర గిరిజల విద్యుత్ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందరికీ చేరేలా ఆధార్ నమోదు, ఆధార్ అప్‌డేట్, ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం, ఆధార్ ఆధారిత సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రేషన్ కార్డుల సమస్యలు, ఆధార్ సంబంధిత ఇబ్బందులు, ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన అంశాల పరిష్కారం కోసం ప్రత్యేక సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న చెంచు పెంటలను గుర్తించి అక్కడ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నెట్‌వర్క్ సౌకర్యం లేని ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు తాత్కాలిక (టెంపరరీ) సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి, ఆధార్, రేషన్ కార్డు, ప్రభుత్వ ధ్రువపత్రాలు తదితర సేవలు సకాలంలో అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గిరిజనులకు సేవలందించడంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని, ప్రతి చెంచు కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అదేవిధంగా చెంచు పెంటర్లలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, గృహనిర్మాణం, అభివృద్ధి పనులు ,విద్యుత్, పోషకాహార కార్యక్రమాలు, అంగన్‌వాడీ సేవలు, జీవనోపాధి పథకాల పురోగతిని కూడా సమీక్షించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం చివరి వ్యక్తి వరకు చేరినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్న కలెక్టర్, శాఖల మధ్య సమన్వయం పెంచుకొని చెంచు గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఇంచార్జ్ డిటిడబ్ల్యుఓ ఉమాపతి, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, మిషన్ భగీరథ ఈఈ హేమలత ఐటీడీఏ ప్రాజెక్టు మేనేజర్ జాఫర్ హుస్సేన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్య, వైద్య రంగాల పరిరక్షణకు దశలవారి ఉద్యమాలు

**(సమయం ప్రతినిధి వనపర్తి) :** అట్టడుగు పేదలకు ప్రభుత్వ విద్య, వైద్య రంగాలు ప్రజల ప్రాథమిక హక్కులని, వాటి పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగాదశలవారి పోరాటాలు నిర్వహించనున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పాన్ గల్ మండల కేంద్రంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్ అధ్యక్షతన నిర్వహించిన కేవిపిఎస్ జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ, విద్య అనేది సామాజిక అభివృద్ధికి మూలస్తంభమని, గ్రామీణ పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలే వారికి ఆశాకిరణాలని అన్నారు. రాష్ట్రంలో12వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి వాటి స్థానంలో పరిమిత సంఖ్యలో మండల కేంద్రాలలో 4000పాఠశాలలు నెలకొల్పాలని ప్రభుత్వం చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడం ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. పల్లెల్లో విద్యా సదుపాయాలు తగ్గిపోతే విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పాఠశాలలు, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి వంటి సమస్యలు ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పేద కుటుంబాలకు నాణ్యమైన విద్య అందకపోతే సామాజిక అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాల విస్తరణ పేరుతో సంక్షేమ హాస్టళ్లను బలహీనపరిచే చర్యలు సరికాదని, పేద విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రతి విద్యా అవకాశాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు 24న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కోట్లాదిమంది దళితులకు రాజ్యాంగ హక్కులను దూరం చేస్తుందని తద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 15,16లను తిరస్కరిస్తుందని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వమే సుప్రీంకోర్టుకు అప్పీలు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది, మందులు, పరీక్షా పరికరాల కొరత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. పేదలకు ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆగస్టు సెప్టెంబరు నెలలో డెంగ్యూ, విష జరాల బారిన పడతారని, వారందరికీ సరిపోను బెడ్లు లేక నేలపై పడబెట్టిన పరిస్థితులు చాలా సందర్భంలో జిల్లా స్థాయి హాస్పిటల్ లో కనిపించినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్న ఆచరణలో పేదలకు మెరుగైన వైద్యం అందటం లేదని విమర్శించారు. తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, మండలాల్లో విద్యా, వైద్య రంగాల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. జూన్ 15 నుండి పాఠశాలలో కొన ప్రారంభం కానున్నాయని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, అవసరమైన సౌకర్యాలు వెంటనే అందించాలని, ప్రతి పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, ఉపాధ్యాయుల నియామకం వంటి అంశాలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో కుల రహిత సమాజం కోసం నిజజూం అనేక ఉద్యమాలు కొనసాగిస్తూ, ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, జిల్లా సహాయ కార్యదర్శి మురళీ,గట్టయ్య పాల్గొన్నారు.

# సాగు పొలంలో అక్రమార్కుల దౌర్జన్యం



**-రాతిబండలు మట్టి కుప్పలు**
**భూమి కబ్జా చేయాలని కుట్ర**
**చంపుతామని బెదిరింపులు**
**రైస్ మిల్లు యాజమాన్యం దౌర్జన్యం**
**భూమి హద్దులు మార్చి హంగామా**



**నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం కల్వకుంట కు చెందిన పాత్యవాత్ లక్ష్మన్ తండ్రి కొడియ వయస్సు:45 సం"లు కులం ౹ా ,వృత్తి వ్యవసాయం, నివాసం తండా గ్రామం,బిజనపల్లి మండలం కు చెందినా గత 5 సం'రముల క్రిందటనుండి సర్వే నెంబర్ 123 (లక్ష్మన్ కు 20 గుంటలు,జత్రు 19 గుంటలు) మొత్తం 39 గుంటల విస్తీర్ణం భూమి పై మోఖలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు .ఈ వర్షాకాలం పత్తి పంట సాగుచేస్తున్న సమయం లో అక్రమంగా పొలం ప్రక్కన ఉన్న వారు పాత్యవాత్ రాజు తండ్రి చత్రు, పాత్యవాత్ రవి తండ్రి చత్రు , పాత్యవాత్ చత్రు తండ్రి రెడ్యా.అక్రమంగా మా పొలం ని కబ్జా చేయాలనీ కుట్ర పన్ని మా పై కి వచ్చి పరుష పదజాలం తో బూతులు తిడుతూ ,చంపుతా అని బెదిరిస్తున్నారు, మా పొలం ప్రక్కన నిర్మిస్తున్న రైస్ మిల్ కి, నీ పొలం అడ్డంగా ఉంది అని భూమి హద్దులు తారుమరుగా చేస్తూ,పొలం లో ఉన్న పత్తి విత్తనాలను ద్వంసం చేసి ,ట్రాక్టర్ల ద్వారా పెద్ద పెద్ద రతి బండలు,మట్టి ని 40 ట్రాక్టర్ల మట్టిని పేశారు.దీంతో పాటు మమ్మలిని చంపుతా, ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తున్నారు.కావునా దయచేసి మాకు న్యాయం చెయ్యండి సార్ అన్ని అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం శూన్యం, రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా పంచనామ నిర్వహించి వాస్తవంగా భూమి మోకపై ఉన్న రైతుదే కు చెందినది అని పంచనామ పత్రం రైతు చేతుల్లో పెట్టి చేతులు దులుపుకున్నారు.

కావున తక్షణమే ఇప్పటికైనా పోలీస్ వారు,అధికారులు, ప్రజా ప్రతినిధులు,తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని అధికారులకు చేతులెత్తి మొక్కుతున్నారు.

# రహదారుల అభివృద్ధితోనే గ్రామీణ ప్రగతి సాధ్యం





## రూ.64 లక్షలతో బిటి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్) : మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని వెంకటమ్మ కుంట తాండాలో టంకర రోడ్ నుంచి కొత్త తాండా వరకు రూ.64 లక్షల టి.డబ్ల్యూ.డి నిధులతో నిర్మించనున్న బిటి రోడ్ పనులకు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అనుసంధానం చేసే రహదారులు అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. రహదారులు మెరుగుపడితే విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు గ్రామస్థులకు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. "ప్రతి తాండాకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం మా ప్రభుత్వ లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ పథకం వల్ల మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు వస్తున్నారని తెలిపారు. "మహిళల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం" అని ఆయన పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంఘాల ద్వారా సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతున్నాయని తెలిపారు. అలాగే తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత భీమా అందిస్తున్నామని దీని ద్వారా ప్రతి కుటుంబం ధీమాగా ఉంటుందని ఇన్ని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ఎల్లప్పుడు అండగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, గ్రామ సర్పంచ్ బొట్టు వెంకట్ నాయక్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు ఇస్నాతి సుధాకర్ , శీను నాయక్ , లింగం నాయక్ , స్థానిక ప్రజాప్రతినిధులు బొక్కి రాములు, విజయ్ నాయక్ , వెంకటయ్య, గోవింద్ యాదవ్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్థులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు: డీకే అరుణ



మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): దేశానికి అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన నాయకుడిగా నరేంద్ర మోదీ 4,399 రోజుల పాలన పూర్తి చేసి చరిత్ర సృష్టించారని మహబూబ్‌నగర్ ఎంపీ, భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తూ మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గత పన్నెండు సంవత్సరాల పాలనలో దేశం అభివృద్ధిలో కొత్త మైలురాళ్లు చేరుకుందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం నాలుగో స్థానానికి చేరుకుందని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, జనధన్ పథకం ద్వారా కోట్లాది మందికి బ్యాంకు ఖాతాల ప్రారంభం, ఉజ్వల పథకం కింద నిరుపేద కుటుంబాలకు వంటగ్యాస్ అనుసంధానాలు, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని చెప్పారు.పేదలు, రైతులు, మహిళలు, చిన్న వ్యాపారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందుతుండగా, ప్రధానమంత్రి ఆవాస్ పథకం ద్వారా కోట్లాది గృహాల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. కోవిడ్ కాలం నుంచి ఇప్పటి వరకు పేదలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ కొనసాగుతోందన్నారు. వ్యవసాయ రంగానికి ఎరువులపై భారీ రాయితీలు అందించడంతో పాటు, రైతులు తమ పంటలను నేరుగా విక్రయించుకునేందుకు ఈ-నామ్ వేదికను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మహిళల సాధికారత కోసం ముద్ర రుణాలు, బాలికల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య రంగంలో వైద్య సంస్థల సంఖ్య పెరిగిందని, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రహదారులు, రైలు మార్గాలు, మెట్రో రైలు సేవలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జాతీయ రహదారులు, వలయ రహదారులు, గ్రామీణ రహదారుల అభివృద్ధి కేంద్ర నిధులతో జరుగుతోందని తెలిపారు. గుడేబల్లూరు నుంచి మహబూబ్‌నగర్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ఆమోదం లభించిందన్నారు. కేంద్ర భాగస్వామ్య పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను సకాలంలో విడుదల చేయాలని డీకే అరుణ కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల పురోగతిపై కమిషనర్ సమీక్ష**



మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం, పరిహారం చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ పునరావాసం, పునరుద్ధరణ మరియు భూసేకరణ (ఆర్అండ్ఆర్ అండ్ ఎల్ఏ) కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు కలెక్టరేట్‌కు విచ్చేసిన కమిషనర్‌కు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి అనంత్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ఎత్తిపోతల పథకం తదితర ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. భూసేకరణ, అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, పెండింగ్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కందుకూరు, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఆమనగల్లు, మాడ్గుల్ తహసీల్దార్లు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీసులకు రికవరీ....

కరీంనగర్ : కరీంనగర్ జ్యోతినగర్‌లోని ప్రముఖ పీఎంజే జ్యువెలరీ షోరూమ్‌పై జరిగిన భారీ దోపిడీ కేసు పోలీసులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఘటన జరిగి దాదాపు 40 రోజులు అయినా చోరీ అయిన వజ్రాలు, బంగారు ఆభరణాల ఆచూకీ ఇప్పటికీ పూర్తిగా లభ్యం కాలేదు. సాధారణ దోపిడీ కేసుల్లో కొద్ది రోజుల్లోనే సొత్తు రికవరీ అయ్యేవి, కానీ ఈ కేసు పూర్తి వ్యతిరేక దిశలో సాగుతోంది.ఈ దోపిడీ కేసులో కీలక నిందితుడిగా పోలీసులు గ్యాంగ్‌స్టర్ సుబ్యోద్‌సింగ్ అని గుర్తించారు. ఇటీవలే అతడిని అరెస్టు చేసి కరీంనగర్‌కు తీసుకొచ్చారు. అతనితోపాటు ఇతర నిందితులు కూడా విచారణలో పరస్పరం విరుద్ధమైన వాదనలు చెబుతున్నారు. ఒకరు ఒక విషయం చెప్పగా, మరొకరు దానికి పూర్తి వ్యతిరేకంగా సమాధానాలు ఇవ్వడం పోలీసులను తీవ్ర గందరగోళంలో పడేస్తోంది.






OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085